332)శ్రీ

ప॥ సకలలోకనాథుడు జనార్దనుడితడు । శుకయోగివంద్యుని సుజ్ఞానమెంత ॥

చ॥ మరునితండ్రికిని మఱి చక్కదనమెంత । సిరిమగని భాగ్యము చెప్పనెంత ।
పురుషోత్తము ఘనత పొగడగ నికనెంత । గరిమ జలధిశాయి గంభీరమెంత ॥

చ॥ వేవేలముఖాలవాని విగ్రహము చెప్పనెంత । భూవల్లభుని వోరుపు పోలించనెంత ।
వావిరి బ్రహ్మతండ్రికి వర్ణింపరాజసమెంత । యేవల్ల జక్రాయుధుని కెదురెంచనెంత ॥

చ॥ అమితవరదునికి ఔదార్యగుణమెంత । వినుతాసురవైరివిక్రమమెంత ।
మమతల నలమేలుమంగపతి సొబగెంత । అమర శీవేంకటేశు ఆధిక్యమెంత ॥